**SET - I** **IX-02T(A)**

# సంగ్రహణాత్మక మదింపు - 2 - 2016-2017

## ప్రథమ భాష - తెలుగు - పేపర్ - II

## సమాధాన సరళి

## పార్ట్ - ఎ & బి

**తరగతి : 9** **మార్కులు : 40**

## పార్ట్ - ఎ

### I. అవగాహన - ప్రతిస్పందన (12 మార్కులు)

1. ఈ క్రింది వాక్యాలను, సంఘటనల ఆధారంగా వరుస క్రమంలో అమర్చి వ్రాయండి. **4x1= 4**

జ.ఈ) గిడుగు వీర్రాజు, వెంకమాంబ పుణ్యదంపతులకు 29.8.1863న రామమూర్తిగారు జన్మించారు.

ఆ) తన 16వ ఏట అన్నపూర్ణతో రామమూర్తిగారి వివాహం జరిగింది.

ఇ) 1930లో సవర భాషకు వర్ణనాత్మక వ్యాకరణం రాశారు.

అ) 1940 జనవరి 22న గిడుగు రామమూర్తి పంతులుగారు తెలుగు ప్రజల నుండి శాశ్వతంగా దూరమయ్యారు.

ఈ క్రింది పద్యం చదివి, ప్రశ్నలకు సమాధానం వ్రాయుట. **4 x 1 = 4**

2) జ. రాగం అభివృద్ధి చెందుతుంది.

3) జ. సాధనమున పనులు సమకూరుతాయి

4) జ. పద్యానికి సరిపోయే శీర్షికను విద్యార్థి రాసినట్లయితే మార్కు ఇవ్వవచ్చును.

5) జ. పద్యం ఆధారంగా తయారుచేసిన అర్థవంతమైన ఏ ప్రశ్నకైనా మార్కు ఇవ్వవచ్చు.

ఈ క్రింది పేరా చదవండి. క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి. **$4 \times \frac{1}{2} = 2$**

6) జ. సూర్యుని గురించి తెలియజేస్తుంది.

7) జ. సూర్యకాంతి

8) జ. ప్రాణకోటి బ్రతకదు / లోకం చీకటి మయమవుతుంది.

9) జ. పేరా ఆధారంగా తయారు చేసిన అర్థవంతమైన ఏ ప్రశ్నకైనా మార్కు ఇవ్వవలెను.

ఈ క్రింది లేఖను చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి. $4 \times \frac{1}{2} = 2$

10) జ. వెంకటగిరి

11) జ. సి.హెచ్. శ్రీనివాస్

12) జ. పుట్టిన రోజు పండుగకు ఆహ్వానం

13) జ. లేఖ ఆధారంగా తయారు చేసిన అర్థవంతమైన ఏ ప్రశ్నకైనా మార్కు ఇవ్వవచ్చు.

## II. స్వీయరచన :- (18 మార్కులు)

ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు వ్రాయండి. **2 x 2 = 4**

**14. 'సావిత్రీబాయి' బాల్యం.**

జ. సావిత్రీబాయి పాటిల్‌గారింట్లో పెద్దకూతురు, మొదటి సంతానం. విరబోసుకున్న జుట్టు మొహంమీద పడుతుంటే వెనక్కి చూసుకుంటూ ఊరంతా పరిగెత్తేది. బాల్యంలో అల్లరిచిల్లరిగా, చిలిపిగా ఉండేది. సేఠ్‌జీతో ఈమెకు బాల్య వివాహం జరిగింది. ఇంటిని శుభ్రంగా ఉంచేది.సేఠ్‌జీ చెప్పే మంచి విషయాలను చక్కగా వినగలిగేది. సేఠ్‌జీ ద్వారా చదువుపై ఇష్టం కలిగి చక్కగా వ్రాయడం, చదవడం నేర్చుకుంది.

**15. శ్రీ రామకృష్ణ పరమహంస స్వభావం**

జ. శ్రీ రామకృష్ణ పరమహంస వివేకానందుల వారి గురువు. మహాశక్తి సంపన్నులు. ఆయన జీవితం పవిత్రతకు ప్రతిరూపం. ఆయన ఏమి ఆలోచించేవారో అదే చెప్పేవారు. ఏం చెప్పేవారో అదే చేసేవారు. వీరు ప్రేమానురాగ శిక్షణలను శిష్యులకందించారు. తన శిష్యులను ఆధ్యాత్మిక ప్రగతి ప్రతినిధులుగా మార్చారు. నిరాడంబర జీవితాన్ని తాను గడుపుతూ శిష్యులుకూడా గడపాలని ప్రబోధించారు. శిష్యులతో భిక్షాటనద్వారా వచ్చిన ఆహారాన్నే ఆనందంగా భుజించాలని చెప్పేవారు.

**సూచన :-** ప్రతి పాయింటుకూ 1/2 మార్కు ఇవ్వబడుతుంది. 8 అక్షర దోషాలకి 1/2 మార్కు తీయబడును. జవాబులు సొంతమాటలలోనే ఉండాలి.

ఈ క్రింది ఉపవాచక ప్రశ్నలకు 10 లేదా 12 వాక్యాలలో సమాధానం వ్రాయుట. **4**

**16. జీవితంలో ఒడిదుడుకులను ఎదుర్కోవడానికి డా॥ రామకృష్ణారావు అనుసరించిన పద్ధతి.**

జ. జీవితంలో ఒడిదుడుకులను ఎదుర్కోవడానికి డా॥ రామకృష్ణారావు అనుసరించిన పద్ధతులు.

- ఆయన వ్యక్తిత్వమే అన్ని ఒడిదుడుకులను ఎదుర్కోవడానికి అన్ని సమయాల్లో ఆయనకు తోడుగా నిలిచింది.
- తన ఆలోచనలు, విషయాలు, చివరకు తమలోని లోపాలు కూడా ఉన్నవి ఉన్నట్లుగా చెప్పేవారు. బహుముఖ ప్రతిభను అవసరమైనప్పుడు మహోన్నత రూపంలో వ్యక్తపరిచేవాడు.

- కక్షిదారులలో కొంతమందికి ఆయన రాజకీయాలలో పాల్గొని సరిగా వాదించరేమో అనే భావన ఉండేది. బూర్గుల వారు కేసు తాలూకు అస్పష్టమైన నోటులను ఫైలుపై రాసుకొని, అంతులేని వాదనా పటిమతో కేసులను గెలిపించేవారు.
- డా॥ రామకృష్ణారావుగారు తన జూనియర్లను ప్రోత్సాహించేవారు. వారితో చాలా విషయాలపై చర్చించేవారు.
- తాను నమ్మిన సిద్ధాంతాలను అమలుపరచడానికి వెనుకాడేవాడు కాదు.
- నిజాంకు బద్ధ వ్యతిరేకి అయినా, ముసల్మానులందరికీ మిత్రులు. అవసరమైతే ప్రత్యర్థులను చీల్చి చెండాడేవాడు.
- చాల సందర్భాలలో విషత్కర పరిస్థితులు ఎదురైనా చలించే వారు కాదు. మానసిక ధైర్యాన్ని ప్రదర్శించేవారు.
- విజయాలు లభించినప్పుడు పొంగడం, పరాజయాల్లో కుంగడం లాంటి మనస్తత్వం కాదు.

**(లేదా)**

**వివేకానందుని అమెరికా పర్యటన విశేషాలను మీ సొంతమాటల్లో వ్రాయండి.**

జ. వివేకానందుని అమెరికా పర్యటన విశేషాలు.

- అమెరికా దేశంలో సకల మతాల సభ ఒకటి జరుగుతుందని తెలిసి నరేంద్రుడు భారతదేశపు తరపున వెళ్ళడానికి సిద్ధమయ్యాడు.
- ఖేత్రి మహారాజు సహాయంతో ఓడలో ప్రథమశ్రేణి టిక్కెట్టుతో వివేకానంద నామధేయాన్ని స్వీకరించి బొంబాయి నుండి 1893 మే 31న అమెరికాకు బయలుదేరాడు.
- జూలై నెల మధ్యలో స్వామీజీ చికాగో చేరుకోవడం, విశ్వమత మహాసభలు సెప్టెంబర్ మాసంలో ప్రారంభం అవుతాయని తెలుసుకోవడం, రైలులో పరిచయమైన సాన్‌బోర్న్ ఇంటికి వెళ్ళడం జరిగింది.
- ప్రొఫెసర్ జి.హెచ్. రైట్ సహాకారం లభించడం, హేల్ మహిళ స్వామీజీని తన ఇంటికి తీసుకెళ్ళి, గౌరవంగా చూసుకోవడం జరిగింది.
- 1893 సెప్టెంబర్ 11న విశ్వమత మహాసభలు మొదలయ్యాయి. శ్రావ్యమైన కంఠంతో భారతీయ ధర్మం అన్ని మతాల వారిని అంగీకరిస్తుందనీ, గౌరవిస్తుందనీ, మతాలన్నీ భగవంతుని చేరుకోవడానికి మార్గాలని స్వామిజీ చెప్పారు.
- మిగతా వక్తల కన్నా అక్కడున్న వారికి స్వామీజీ ప్రసంగము నచ్చి, ఆతిథ్యం ఇవ్వడానికి పోటీ పడేవారు.
- స్వామీజీ ఇంగ్లడ్ వెళ్ళి, మరల న్యూయార్క్ వచ్చి అక్కడ అనేక ప్రసంగాలు చేశారు.

**సూచన :-** ప్రతి పాయింటుకు 1/2 మార్కు ఇవ్వబడును. 8 అక్షర దోషాల కి 1/2 మార్కు తీయబడును. జవాబులు సొంతమాటల్లోనే ఉండాలి.

**సృజనాత్మక ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుట. 2 x 5 = 10**

**17. ప్రపంచశాంతి ఆవశ్యకతను గూర్చి వ్యాసం వ్రాయండి.**

జ. 1. ఉపక్రమమునకు 1 మా.
2. విషయ విశ్లేషణనకు 3 మా.
3. ముగింపునకు 1 మా.
} 5 మా.

**(లేదా)**

**అబ్దుల్ కలాం గూర్చి మీ మిత్రునికి లేఖ వ్రాయండి.**

జ. గమనిక :- లేఖారూపంను అనుసరించాలి.
1. ప్రదేశం, తేది - 1/2 మా.
2. సంబోధనకు - 1/2 మా.
3. విషయమునకు - 3 మా.
4. దిగువ సంబంధ వాచకమునకు - 1/2 మా.
5. విలాసమునకు - 1/2 మా.
} 5 మా॥

**18. వృద్ధాశ్రమాలకు విరాళాలు ప్రకటించమని ధనవంతులకు, వదాన్యులకు ఒక కరపత్రం ద్వారా విజ్ఞప్తి.**

జ. వృద్ధాశ్రమాలకు విరాళాలు ప్రకటించమని ధనవంతులకు, వదాన్యులకు ఒక <u>కరపత్రం</u> ద్వారా విజ్ఞప్తి.
1. శీర్షిక - 1 మా॥
2. బలమైన ప్రారంభం - 1 మా॥
3. ఆకర్షణీయమైన పదజాలం - 1 మా॥
4. మనసుకు హత్తుకొనేలా విషయ వివరణ - 1 మా॥
5. ముగింపు - 1 మా॥
} 5 మా॥

**(లేదా)**

**తెలుగు భాష ఆవశ్యకతను తెల్పుతూ, ఇద్దరి మిత్రుల మధ్య జరుగుతున్న సంభాషణను వ్రాయండి.**

జ. తెలుగు భాషా ఆవశ్యకతను తెల్పుతూ ఇద్దరి మిత్రుల మధ్య జరుగుతున్న <u>సంభాషణను</u> వ్రాయుట.
1. సమయోచిత సంభాషణనకు - 2 మా॥
2. విషయ విశ్లేషణనకు - 2 మా॥
3. ముగింపునకు - 1 మా॥
} 5 మా॥

పలకరింపు, మాటలలో నైపుణ్యత, విషయ పరస్పర సంబంధం, ముగింపు.

## పార్ట్ - బి

**III భాషాంశాలు** **(20× ½= 10 మార్కులు)**

19. బాల్యవివాహాలు అనర్థకం అన్నారు (సి)
20. ఆంగ్లేయ గ్రంథాలెన్నో రాస్తున్నారు (సి)
21. తెలుగు – సవర నిఘంటువు గిడుగు వారి చేత రచింపబడింది.
22. ఒక స్త్రీని తిరువాన్కూరులో మంత్రిణిగా నియమించారు.
23. వివేకంలేని విజ్ఞానం ప్రయోజనశూన్యమని కలాంతో తండ్రి అనేవాడు.
24. "నన్ను అమాయకుడిని చేస్తావా"? అని పులి అంది (డి)
25. సభాధ్యక్షునికి ఆంధ్రభాషవచ్చు.
26. మోహనకూచిపూడి, భావన భరత నాట్యంనేర్చుకొన్నారు.
27. మీరు ప్రశాంతంగా ఉంటే మీకు మంచి జరుగుతుంది.
28. సామాన్యవాక్యం (సి)
29. సందేహార్థకం (ఎ)
30. అర్థరాత్రి బయట తిరగవద్దు (ఎ)
31. క్త్వార్థం (ఎ)
32. శత్రర్థకం (సి)
33. విమర్శించు, హేళన చేయు అనే అర్థంలో ఈ జాతీయం ఉపయోగిస్తారు.
34. నిరుపయోగమైనది అనే అర్థంలో ఈ జాతీయం ప్రయోగిస్తారు.
35. ఉదాసీనంగా ఉండడం అనే అర్థంలో ఈ జాతీయం ఉపయోగిస్తారు.

36, 37, 38 అర్థవంతమైన వాక్యప్రయోగం చేసే మార్కులు ఇవ్వబడును.